**విజయవాడ నగర పోలీస్ కమీషనర్ కార్యాలయము**

**పత్రికా ప్రకటన** **తేది.22.10.2018.**

# దారిదోపిడికి పాల్పడిన కేసులో నిందితునకు జైలు శిక్ష మరియు జరిమానా

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్‌లోని కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో **నమోదైన క్రైం నెం.406/2018 సెక్షన్ 392 ఐ.పి.సి**కేసులో నిందితుడైన విజయవాడ, మధురానగర్‌కు చెందిన పసుపులేటి ముత్తుస్వామి అలియాస్ స్వామి(20)పై ది.22.10.2018న 2వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ కోర్టులో నేరం ఒప్పుకున్నందున నిందితునకు ఆరు నెలలు జైలు శిక్ష మరియు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి కృష్ణలంక పోలీస్‌స్టేషన్ పరిధిలో ది.01.06.2018న సికిందరాబాద్‌కు చెందిన బిస్వాల్ అను అతను హైదరాబాద్ నుండి భువనేస్వర్ వెళ్ళుటకు పల్కనామా ఎక్స్‌ప్రస్ ట్రైన్‌ను ఎక్కి విజయవాడ వచ్చు సరికి తనతో ప్రయాణం చేస్తున్న విజయవాడకు చెందిన నలుగురు వ్యక్తులు తనను పరిచయం చేసుకుని ఈ ట్రైన్ మధ్యలో ఆగిపోతుందని వేరే ట్రైన్ ఎక్కి వెళ్ళదామని రాత్రి సుమారు 09.45 గంటల సమయంలో విజయవాడ రైల్వేస్టేషన్‌లో దింపి తనను వినయాక గుడివైపు తీసుకుని వెళ్ళి మున్సిఫల్ ఆఫీసు ఎదురుగా ఉన్న కాళీస్థలంలోకి తీసుకుని వెళ్ళి తనను పై నిందితుడు అతినతో ఉన్న మరో ముగ్గురు కలసి రాయితో దాడి చేసి తన జేబులోని నగదు మరియు సెలఫోన్‌ను లాక్కుని పారిపోవడం జరిగింది.

ఈ నేపథ్యంలో జరిగిన సంఘటనపై బిస్వాల్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కృష్ణలంక పోలీస్‌స్టేషన్‌లో కేసులు నమోదు చేసి దర్యాప్తు చేయడం జరిగింది. దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, మధురానగర్‌కు చెందిన పసుపులేటి ముత్తుస్వామి అలియాస్ స్వామి(20)ను, ది.14.06.2018న అరెస్ట్ చేయడం జరిగింది.

ఈ కేసుకు సంబంధించి దర్యాప్తులో భాగంగా నిందితుడైన విజయవాడ, మధురానగర్‌కు చెందిన పసుపులేటి ముత్తుస్వామి అలియాస్ స్వామి(20) నేరం ఒప్పుకున్నందున 2వ అదనపు మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ శ్రీమతి జి.రాజేశ్వరీ గారు ది.21.10.18న నిందితునకు ఆరు నెలలు జైలు శిక్ష మరియు రూ.500 జరిమానా విధిస్తూ తీర్పునివ్వడం జరిగింది.

---xx---